క్లుప్తంగా

ప్రతి గ్రామానికీ రోడ్డు



తారురోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

తనకల్లు: మండలంలోని ప్రతి గ్రామానికీ రోడ్డు సౌకర్యం కల్పించినట్లు ఎమ్మెల్యే సిద్దారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని బాబేనాయక్‌తండాకు రూ. 1.18 కోట్ల వ్యయంతో నిర్మించిన తారురోడ్డును మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శైలజ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు మరువలేనివి

తనకల్లు: ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తున్న వలంటీర్ల సేవలు మరువలేనివని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం 'వలంటీర్లకు వందనం' కార్యక్రమం నిర్వహించారు. అవార్డులు పొందిన పలువురు వలంటీర్లను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసులునాయుడు, బీఎస్ తబ్రేజ్, శ్రీనివాసులు, ఈఓఆర్డీ ఆనందయ్యతో పాటు పలువురు వలంటీర్లు పాల్గొన్నారు.

పేదలకు వరం 'ఆరోగ్య సురక్ష'

ఓడీచెరువు : జగనన్న సురక్ష వైద్య శిబిరం నిరుపేదలకు వరం లాంటిదని వైఎస్సార్‌సీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షామీర్ బాషా పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. దూరప్రాంతాలకు వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకోలేని వారికి ఊరిలోనే అన్ని రకాల పరీక్షలు చేసి, సరైన వైద్య చికిత్సను అందిస్తున్న జగనన్నకు రుణపడి ఉంటామని సర్పంచ్ గోవిందు తెలిపారు. మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాషా మాట్లాడుతూ వైద్యశిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు భానుప్రకాష్, కమల్ రోహిత్, పంచాయతీ సెక్రటరి రామలింగారెడ్డి, వైఎస్సార్‌సీపీ టౌన్ కన్వీనర్ కోళ్ళ కృష్ణారెడ్డి, నాయకులు జానీ బాషా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్యంపై హర్షం

కదిరి అర్బన్: ఆర్టీసీ ఉద్యోగులతో పాటు రిటైర్డు అయిన వారికీ ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడంపై కదిరి డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు హరి మోహన్‌తో పాటు పలువురు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

లక్ష్మీవేంకటేశ్వరునికి పూజలు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కొత్తపేట లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజల అనంతరం లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను పెద్దశేష వాహనం, రాత్రి గరుడ వాహనాలలో కొలువుదీర్చి ఊరేగించారు.

వాసవీమాతకు ప్రత్యేక పూజలు



ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

తాడిమర్రి: మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీమాత విగ్రహ ప్రతిష్టా దినోత్సవం, భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆర్యవైశ్య మహిళలు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి వీరభద్రయ్య స్వామి దేవాలయం నుంచి 101 కలశాలతో పవిత్రగంగా జలాన్ని తెచ్చారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని పంచామృతంతో అభిషేకం చేశారు. తర్వాత అమ్మవారి విగ్రహాన్ని అలంకరించారు. మహామంగళ హారతి ఇచ్చారు. భక్తులకు భోజన వసతి కల్పించారు.

రక్తదానానికి ముందుకు రావాలి



రక్తదాతలకు బహుమతులందిస్తున్న సీఐ

ధర్మవరం అర్బన్: రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. పట్టణంలోని సిద్దయ్య గుట్టలోనున్న అవధూత తిక్కనారాయణస్వామి 52వ ఆరాధన మహోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథి సీఐ ప్రారంభించారు. అనంతరం కర్ణాటకం అరుంధతి రామకృష్ణ బృందంచే గీతా పారాయణం చేశారు. సాయంత్రం గురువు ఉత్సవ మూర్తిని పురవీధుల్లో ఊరేగించారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

అమడగూరు: బిళ్లూరు క్రాస్ వద్ద నారాయణ అనే వ్యక్తి నుంచి 40 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ మగ్బూల్ బాషా మంగళవారం తెలిపారు.

పంట పెట్టుబడికి బెంగ లేదు

రైతులు పంట పెట్టుబడుల కోసం పడుతున్న పాట్లను పాదయాత్ర సమయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కళ్లారా చూశారు. ఆనాడే నిర్ణయించుకున్నారు. అధికారంలోకి వస్తే రైతును ఆదుకోవాలని. 2019 అక్టోబర్ 15న సీఎం వైఎస్ జగన్ 'వైఎస్సార్ రైతు భరోసా' పథకం ప్రవేశ పెట్టారు. ఈ పథకం ద్వారా ఏటా రూ.13,500 చొప్పున నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఇలా ఈ ఐదేళ్లలో ఒక్కో రైతు రూ.67,500 'వైఎస్సార్ రైతు భరోసా' ద్వారానే లబ్ధిపొందారు.

- ఆదుకుంటున్న 'వైఎస్సార్ రైతు భరోసా'
- ఏటా విడతల వారీగా రూ.13,500 సాయం
- జిల్లాలో 2.80 లక్షల మందికి ప్రయోజనం
- ఐదేళ్లలో రూ.1,767 కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- కదిరి నియోజకవర్గంలోనే రూ.298 కోట్ల లబ్ధి



కదిరి: వ్యవసాయ సీజన్‌లో పంట పెట్టుబడులకు రైతులు ఇదివరకు చాలా ఇబ్బందులు పడేవారు. సకాలంలో పంట పెట్టడానికి అవసరమైన పెట్టుబడిని వడ్డీవ్యాపారులతోనో.. తెలిసిన వారితోనే అప్పు చేసేవారు. అప్పు పుట్టకపోతే పంట పెట్టలేని పరిస్థితులు ఉండేవి. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక రైతులకు పంట పెట్టుబడిపై దిగులు పోయింది. 'వైఎస్సార్ రైతు భరోసా' పథకం ద్వారా రైతులను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆదుకుంటోంది. జిల్లా వ్యాప్తంగా 2,79,556 మంది రైతులు ఈ పథకం కింద లబ్ధి పొందారు. ఇందులో కదిరి నియోజకవర్గానికి చెందిన రైతులే 46,838 మంది ఉన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలో మొత్తం రూ1,767.09 కోట్లు రైతుల ఖాతాల్లో జమకాగా.. అందులో కదిరి నియోజకవర్గ రైతుల ఖాతాలకు రూ.298.13 కోట్లు జమయ్యాయి. ఇంతలా రైతులకు మేలు చేసిన ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కదిరి నియోజకవర్గంలో 'వైఎస్సార్ రైతు భరోసా' వివరాలు

సంవత్సరం	లబ్ధి పొందిన రైతులు	జమ (రూ.కోట్లలో)
2019-20	42,809	57.79
2020-21	46,838	63.23
2021-22	45,669	60.76
2022-23	46,159	62.51
2023-24	46,816	53.83
మొత్తం	46,838	298.13

రైతులకు ఎంతో మేలు



ఖరీఫ్ సీజన్ వస్తుందంటే విత్తన వేరుశనగ కొనుక్కోవడానికి రైతులు ఇబ్బంది పడేవారు. కానీ జగనన్న ప్రభుత్వం వచ్చాక ఆ ఇబ్బంది పోయింది. సరిగ్గా ఖరీఫ్ సీజన్ రాగానే రాగానే కొంత, తర్వాత నవంబర్‌లో రెండో విడత ఇంకొంత ఇలా సంవత్సరానికి మొత్తం రూ.13,500 జగనన్న ప్రభుత్వం సాయం చేస్తోంది. ఈ ప్రభుత్వానికి రైతుల సహకారం ఎప్పుడూ ఉంటుంది.

– శ్రీధర్‌రెడ్డి, రైతు, నల్లచెరువు

ఆర్థిక భరోసా



వైఎస్సార్ రైతు భరోసా పథకం రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తోంది. పంట పెట్టుబడుల కోసం రైతులు గతంలో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకునేవారు. అతివృష్టి లేదంటే అనావృష్టి కారణంగా ఒక్కోసారి పెట్టుబడులు కూడా తిరిగివచ్చేవి కావు. రైతులకు సాయం చేసే ప్రభుత్వాలను ప్రజలు ఎన్నటికీ మరచిపోరు.

–బి.సుబ్బిరెడ్డి, రైతు సంఘం నాయకులు, కదిరి

సంక్షిప్త సమాచారం

పారదర్శకంగా ఓటరు జాబితా

ధర్మవరం అర్బన్: బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు పారదర్శకతతో ఓటరు జాబితా సిద్ధం చేయాలని ఆర్డీఓ వెంకటశివరామిరెడ్డి తెలిపారు. ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 21 నుంచి 23 వరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించాలన్నారు.

ముగిసిన సప్తాహం

కదిరి టౌన్: పట్టణంలోని వాసవీ కన్యాకపరమేశ్వరి ఆలయంలో ఏడు రోజులుగా సాగిన రామాయణ సప్తాహం మంగళవారం ముగిసింది. విజయనగరం జిల్లా రాజాం ప్రాంతానికి చెందిన అన్నాజీరావు మాట్లాడుతూ తాను ఇప్పటి దాకా 50 సప్తాహాలు పూర్తి చేశానన్నారు. ఈ సందర్భంగా అన్నాజీకి కదిరి ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం వారు 'జ్ఞాన సరస్వతి' బిరుదు ప్రదానం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి చేతుల మీదుగా సన్మానం చేశారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

అమడగూరు: మండలంలోని గుండువారిపల్లి, చినగానిపల్లి, అమడగూరు గ్రామ పంచాయతీల్లోని ఎనిమిది పోలింగ్ బూత్‌లను మంగళవారం తహసీల్దార్ రామనాథరెడ్డి పరిశీలించారు.

సచివాలయాల తనిఖీ

ముదిగుబ్బ: మండల పరిధిలోని మంగళమడక, రామస్వామితండా సచివాలయాలను ఎంపీడీఓ నాగేశాచలరెడ్డి మంగళవారం తనిఖీ చేశారు.

బోయ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ప్రభాకర్

ముదిగుబ్బ: బోయ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ముదిగుబ్బకు చెందిన కె.ప్రభాకర్‌ను మంగళవారం ఎంపిక చేశారు.

జగనన్నతోనే గ్రామ స్వరాజ్యం



యర్రవంకపల్లిలో ప్రచారం చేస్తున్న అపర్ణారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న దుద్దుకుంట కిషన్‌రెడ్డి

నల్లమాడ : సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థతో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి అన్నారు. నల్లమాడ మండలం యర్రవంకపల్లి, రెడ్డిపల్లి పంచాయతీలోని ఆర్.రామాపురం గ్రామాల్లో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగన్ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను అపర్ణారెడ్డి గడప గడపకూ తిరిగి అందజేశారు. ప్రభుత్వ సేవలను ముంగిటకే తీసుకొచ్చారని, పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందేలా చేశారని, మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రజనీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఎండీ జయరామిరెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు గంగిరెడ్డి, ఎంపీటీసీ గోవిందమ్మ, జయమ్మ, మాజీ సర్పంచ్ శాంతకుమార్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసుల యాదవ్, నాయకులు రాజారెడ్డి, బాలిరెడ్డి, జయదేవరెడ్డి, డీలర్లు లక్ష్మిరెడ్డి, సూర్యచంద్రారెడ్డి, ఆనంద్, రామునాయక్, గణేష్‌నాయక్, దిలీప్‌నాయక్, గంగరాజు, సూర్యనారాయణ, నాగప్ప, వేమయ్య, లక్ష్మానాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారానికి సన్నద్ధం కండి

ఓడీచెరువు : ఎన్నికల ప్రచారానికి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సన్నద్ధం కావాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో ఆయన సమీక్ష నిర్వహించారు. జగనన్న పాలనలో జరిగిన మేలును గడప గడపకూ వివరించి.. ఓటు అభ్యర్థించాలని కిషన్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దామోదర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజునాయుడు, మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాషా, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, టౌన్ కన్వీనర్ కృష్ణారెడ్డి, ఓడీచెరువు సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆనందరెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన్‌రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరక్టర్ జౌళిబాబా, సీనియర్ నాయకులు రాఘవేంద్రరెడ్డి, విజయసింహారెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా



ఆంజనేయులును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

నల్లమాడ: పలువురు క్షతగాత్రులు, అనారోగ్య పీడితులకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అధైర్యపడవద్దని, తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. నల్లమాడ ఎస్సీ కాలనీకి చెందిన ఆంజనేయులు ఇటీవల ఇటుకల బట్టీ పైనుంచి కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. మంగళవారం ఆంజనేయులు ఇంటికి ఎమ్మెల్యే వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల కోసం ఆర్థికసాయం అందించారు. అలాగే మారుతీ బజార్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న చాకలి నారాయణప్పను ఎమ్మెల్యే పరామర్శించి, వైద్య ఖర్చులకు సాయమందించారు.

మృతుడికి నివాళి

నల్లమాడ ఎస్సీ కాలనీకి చెందిన ఎన్.వేమన్న(64) గుండెపోటుతో సోమవారం మృతిచెందాడు. మంగళవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఎస్సీ కాలనీకి వెళ్లి వేమన్న మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం ఆర్థికసాయం అందించారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొరకల రమణ, నాయకులు దుద్దుకుంట వెంకటరెడ్డి, సి.ఆదినారాయణరెడ్డి, ఏఎన్ చంద్రశేఖర్‌రెడ్డి, షంషీర్, రవి, చంద్రహాసరెడ్డి, డీలర్లు లక్ష్మీనారాయణ, ప్రతాప్‌నాయక్ తదితరులు ఉన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి



వైఎస్సార్‌సీపీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్న సమన్వయకర్త మక్బూల్ అహ్మద్

కదిరి అర్బన్: సున్నపుగుట్టతండాకు చెందిన పలువురు టీడీపీ నాయకులు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో ఆయన నివాసంలో టీడీపీ వారు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అమలు సంక్షేమ పథకాలకు ఆకర్శితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో లక్ష్మణ్‌నాయక్, మోహన్‌నాయక్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రకాష్, కో ఆప్షన్ అల్లాబకాష్, జేసీఎస్ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్, భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆర్థికసాయం

కదిరి టౌన్: దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం న్యూక్రాంతి డిజేబుల్ యూత్ వెల్ఫేర్ సొసైటీ వారికి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ రూ.90వేల ఆర్థికసాయం అందించారు. దివ్యాంగులకు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో దివ్యాంగులు ఇంతియాజ్, వెంకటనారాయణ, రమేస్, గోవర్దన్, షాకీర్, లక్ష్మీదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భీష్మ జయంతి

పుట్టపర్తి టౌన్: పట్టణంలో మంగళవారం బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో భీష్మ జయంతిని ఘనంగా చేశారు. ఈ సందర్భంగా భీష్ముని చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో బెస్త సంఘం నాయకులు బెస్త చలపతి, కృష్ణమూర్తి, జ్యోతిప్రసాద్, వెంకటేస్, రాజశేఖర్, బెస్త సాయి, కేశవ, సాయిరాం, రవికుమార్, గురుశేఖర్, ప్రతాప్ అనీల్ పాల్గొన్నారు.

సారా విక్రేత అరెస్ట్

తలుపుల: భూపతివాండ్లపల్లి సమీపంలో మంగళవారం సారాతయారీ స్థావరంపై పోలీసులు దాడి చేశారు. 15 లీటర్ల సారా ఊట ధ్వంసం చేసి, విక్రేత వెంకటేష్‌ను అరెస్ట్ చేశారు. రెండు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. ఎక్కడైనా సారా అమ్మినా, తయారు చేసినా కేసు నమోదు చేస్తామని ఎస్‌ఐ దిలీప్‌కుమార్ హెచ్చరించారు.

అనాథకు అంత్యక్రియలు

పుట్టపర్తి టౌన్: పట్టణంలోని ఖిద్మత్ ఖల్క్ చారిటబుల్ సభ్యులు ఓ అనాథకు తామే ఆత్మబంధువులై అంత్యక్రియలు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే.. తమిళనాడుకు చెందిన అభిషేక్ తంబి (52) కొన్నేళ్ల క్రితం సత్యసాయి బాబా దర్శనం కోసం వచ్చి పుట్టపర్తి వచ్చి వెస్ట్ గేట్ వద్ద నివాసం ఉంటున్నారు. అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు. బంధువులు ఎవరూ లేకపోవడంతో అనాథగా గుర్తించి పోలీసులు, స్థానికుల సమాచారం మేరకు ఖిద్మత్ ఎ ఖల్క్ చారిటబుల్ సభ్యులు షామీర్, అలీ, షాకీర్, చాంద్, షైపుల్లా వెంటనే స్పందించి అక్కడకు చేరుకున్నారు.ని అమృత వాటర్ యజమాని మారుతి వైకుంఠ రథంలో కర్ణాటక నాగేపల్లి వద్ద ఉన్న విద్యుత్ దహన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

ఆక్రమణలపై తహసీల్దార్ ఆగ్రహం

పుట్టపర్తి అర్బన్: ప్రశాంతి గ్రామం వద్ద శివలింగ మందిరం ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూముల ఆక్రమణలపై తహసీల్దార్ వేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వీఆర్‌ఓ సందీప్‌తో కలసి ఆక్రమణల తొలగింపు చేపట్టారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఆక్రమణలను సహించేది లేదన్నారు.

భీష్మ ఏకాదశి

పుట్టపర్తి: బుక్కపట్నం చౌడేశ్వరీ ఆలయంలో మంగళవారం భీష్మ ఏకాదశి ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి పరిపూర్ణానందస్వామి హాజరయ్యారు. అనంతరం ఎంపీపీ నిధులతో వేసిన బోరుకు అమర్చిన మోటారును ఎమ్మెల్యే ప్రారంభించారు. సాయంత్రం అమ్మవారికి బుచ్చయ్యగారిపల్లి గ్రామస్తులు ఒడిబియ్యం సమర్పించారు.

నిజాయితీ చాటుకున్న టైపిస్టు

పుట్టపర్తి రూరల్: తనకు దొరికిన పర్సును బాధితుడికి అప్పగించి టైపిస్టు నిజాయితీ చాటుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. అనంతపురం ఫస్ట్ క్లాస్ ఏడీజే కోర్టులో నాగప్ప టైపిస్ట్‌గా పనిచేస్తున్నారు. మంగళవారం బస్సులో ధర్మవరం వరకు ప్రయాణం చేశారు. తన సీటు కింద పడి ఉన్న పర్సును గమనించి ఎవరిదని అక్కడున్న వారిని విచారించారు. తమది కాదని అందరూ తెలిపారు. దీంతో పర్సులోని విజిటింగ్ కార్డు నంబర్‌కు ఫోన్ చేసి ఆరా తీశారు. ఒడిషా రాష్ట్రం నుంచి పుట్టపర్తికి వలస వచ్చిన దినసరి కార్మికుడు సుదర్శన్ బందహర్ అనే వ్యక్తికి చెందిన పర్సుగా నిర్ధారించుకున్నారు. అనంతరం అతడిని పిలిపించి పర్సులోని రూ.5వేల నగదు, ఏటీఎం, పాన్, ఓటరు కార్డును టైపిస్టు నాగప్ప అందజేశారు.

ప్రతి ఇంటికీ తాగునీరందిస్తాం



తాగునీటి పథకం శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం రూరల్: జల జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికీ కొళాయిల ద్వారా తాగునీటిని అందిస్తున్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పోతులనాగేపల్లి లేఅవుట్‌లోని జగనన్న హౌసింగ్ కాలనీలో జల జీవన్ మిషన్ పథకం కింద రూ.7.35 కోట్లతో చేపట్టిన రక్షిత తాగునీటి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గత టీడీపీ హయాంలో ధర్మవరం ప్రాంతంలో నీళ్ల కోసం ట్యాంకర్ల వద్ద మహిళలు కొట్టుకున్న ఘటనలు, ఏ అర్ధరాత్రో వచ్చే ట్యాంకర్ల కోసం నిద్ర మాని ఎదురు చూసిన సందర్భాలు ప్రజలకు గుర్తుండే ఉంటుందన్నార. తాను ఎమ్మెల్యేగా వచ్చిన తరువాత ధర్మవరంలో తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపానని చెప్పారు. పోతులనాగేపల్లి జగనన్న కాలనీలో 6,648 మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. భవిష్యత్‌లో ఈ ప్రాంతంలో నాలుగు వార్డులను ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. 2019 నుంచి ఇప్పటి వరకు మరో 12వేల మందికి పైగా పేదలకు ఇళ్ల పట్టాలిచ్చి ఇళ్లు నిర్మిస్తున్నట్లు వివరించారు. పేదలకు లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తిని ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయిస్తున్నట్లు చెప్పారు. పిల్లల భవిష్యత్ కోసం వీటిని అలాగే ఉంచుకోవాలన్నారు. ధర్మవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో తాను పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఇక్కడ ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు తన శక్తి వంచన మేర కృషి చేస్తున్నానన్నారు.

నక్కజిత్తులను నమ్మొద్దు

'ఒకరేమో ఎన్నికల్లో ఓడిపోయిన 20 రోజుల్లోనే పార్టీ మారి ఇక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ మధ్యనే వచ్చి గుంతలు పూడ్చుతా అంటూ గగ్గోలు పెడుతున్నారు. మరొకరేమో పక్క నియోజకవర్గంలో ఓడిపోయి ఇక్కడ ఏదో చేస్తానని నక్క వేషాలు వేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు. పరిటాల కుటుంబం మంత్రిగా ఉండి కూడా రాప్తాడు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదు. అక్కడ చేయని అభివృద్ధి ధర్మవరంలో చేస్తానని చెప్పుకోవడం సిగ్గుచేటు' అని ఎమ్మెల్యే కేతిరెడ్డి ఎద్దేవా చేశారు. ఇటువంటి నక్కజిత్తుల ఎత్తులు వేసే వారిని ప్రజలు నమ్మరాదన్నారు. కార్యక్రమంలో ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ రషీద్‌ఖాన్, డీఈ శాంతన్న, ఏఈ ప్రసాద్, పోతులనాగేపల్లి సర్పంచ్ మౌనికారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వేములజయరామిరెడ్డి, కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, బాలిరెడ్డి, మేడాపురం వెంకటేశులు, వెంకట్రాముడు, పురుషోత్తంరెడ్డి, సాయి, సీనియర్ నాయకులు సానే నరసింహారెడ్డి, చాంద్‌బాషా, ఉడుమల రాము, అమీర్ బాషా,పోతులనాగేపల్లి వెంకట్రామిరెడ్డి, నర్సిరెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.